విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 18 - 02 - 2025

# గ్రామీణపేదలకు 3 సెంట్లు పట్టణ పేదలకు 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి

- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సింగనమల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్పయాదవ్ అధ్యక్షత వహించగా
- ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణ స్వామి, సిపిఐ నియోజకవర్గకార్యదర్శి టి నారాయణస్వామి,
- సింగనమల సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీతో మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా



సింగనమల, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిడిమాండ్ చేయడముజరిగింది. ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నరసింహ మాట్లాడుతూ చాలామంది పేదలు ఇరుకు గదులలో కాపురాలు చేసుకుంటూ చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు కావున ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పోయి ఇల్లు స్థలము ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారిని ఆన్లైన్లో నమోదు చేసి పేదలకు న్యాయం చేయాలి సీపీఐపార్టీ చేస్తున్న ధర్నాకు సంఘీభావంగా జై భీమ్ జిల్లా నాయకులు జై భీమ్ రామాంజినేయులు,

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు సంఘీభావం తెలియ చేస్తూ పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపైన ఉంది తక్షణమే ఇంటి స్థలాలు పక్కా గృహాలు తక్షణమే మంజూరు చేసి వారికి న్యాయం చేయాలనిసీపీఐపార్టీ చేసే పోరాటాలకు ఎల్లవేళ మా మద్దతు ఉంటుందని చెప్పి తెలియజేయడం జరిగిన

ది. పేదలను అన్ని విధాలుగా ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు యాదవ్, చేనేత మధు, రామాంజనేయులు వెంకటరెడ్డి,నారప్ప,చంద్రశేఖర్, ఓబుళపతి, మునుస్వామి,నాగబయన్న,నారాయణస్వామి చెన్నప్ప ,రూప్లానాయక్, చికెన్ భాష ,మసూద్ వలి, శ్రీనివాసులు ,లక్ష్మక్క, నల్లమ్మ, నాగవేణి, మంగమ్మ, దేవమ్మ, కుల్లాయమ్మ, రవి ,మధు, దస్తగిరి, చిదంబరప్ప, రామాంజనేయులు ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన అసైన్మెంట్ భూమిని వేరొకరికి ఎలా ఆన్లైన్ చేస్తారు




కూడేరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలోని దళితులకు 1933 సంవత్సరంలో సర్వే నంబర్ 27 లో ఇచ్చిన ప్రభుత్వ భూమి వారికే చెందాలని ధర్నా కార్యక్రమం నిర్వహించి అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న మాట్లాడుతూ 1933 సంవత్సరంలో కడదరకుంట గ్రామానికి చెందిన దళిత చకారి కొత్తి మారెప్పకు 1933 సంవత్సరంలో 27లో 10 ఎకరాల 99 సెంట్లు ప్రభుత్వ భూమిని అయితే ఆ భూమిని అదే గ్రామానికి చెందిన తుప్పటి సిద్ధప్పకు 1959లో చూపుడు ఆయికం కింద 1400 రూపాయలకు పెట్టారు. అయితే ఆ భూమిని తుప్పటి రామాంజనేయులు టీచర్ వెంకటేశులు అన్యాక్రాంతం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్వసంత్రం వచ్చే 76 సంవత్సరాల పూర్తి చేసుకున్న గ్రామీణ ప్రాంతాల్లో దళితులకు పేదలకు వ్యవసాయ కార్మికులకు నిజమైన స్వతంత్రం స్వేచ్ఛ లేదన్నారు. ఒకసారి దళితులకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసిన తర్వాత 9/77 చట్టం ప్రకారం వారి కుటుంబ వారసులకు మాత్రమే చెందాలని ఉందన్నారు. అలాంటిది రెవెన్యూ అధికారులు తప్పుదారి పట్టించి తప్పుడు రికార్డులు అందించి దళితులను మోసం చేశారని విమర్శించారు. గత 20 సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ కలెక్టర్ ఆఫీసులకు తిరిగిన వీరికి న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా అసిస్టెంట్ కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామస్థాయిలోని భూమిని సర్వే చేసి విచారించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలు దళిత సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్ చంద్ర సంగప్ప కిష్టప్ప వెంకటేశులు రమేష్ పెద్దన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సెంట్రల్ యూనివర్సిటీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

సింగనమల, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

జంతలూరు లోని సెంట్రల్ యూనివర్సిటీ నందు గత కొన్ని రోజులుగా విద్యార్థులు మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ , శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ నీ తెలుగుదేశం యమ్. పి.అంబికా లక్ష్మి నారాయణ యూనివర్సిటీ సందర్శించి అక్కడ జరుగుతున్న మీడియా కథనలా మేరకు సెంట్రల్ యూనివర్సిటీ చేరుకొని విద్యార్థులు తో స్వయంగా వారి సమస్యలు తెలుసుకుని మీడియా ముఖంగా మాటాడుతూ%ౌ

%యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల కల్పనలో యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదంటూ, నిన్న జరిగిన సంఘటన మొదటి సారి కాదని, ఇదే సంఘటన డిసెంబర్ 8 న కూడా జరిగిందని,ఈ విషయం మీద అప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారికి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి లేఖ రాశానని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా ఈ సమస్యను మరొకసారి సంబంధితకేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వైస్ ఛాన్సలర్ ఎస్.ఏ.కోరి గారి నిర్లక్ష్యం మీద, గతంలో జరిగిన సంఘటన పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.



అలానే విద్యార్థుల భద్రతా దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత విషయంలో తగిన సూచనలు చేయడం జరిగింది. 24 గంటలు సీసీటీవీ ద్వారా నిఘా ఉంచాలని, అలాగే విద్యార్థులకు భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షం లో కాంట్రాక్టర్ ను మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. యూనివర్సిటీలో నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడం జరిగింది.

# నూతన కూరగాయల మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

పామిడి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

పామిడి పట్టణ%శీ% స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన నూతన కూరగాయల మార్కెట్ ను గుంతకల్లు శా-సనసభ్యులు గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పామిడి పట్టణం వస్త్రాలకు,వస్త్ర వ్యాపారానికి ప్రసిద్ధి కావడం తో ఈ పట్టణం మొత్తం ఎక్కువగా ప్రజలతో రద్దిగా ఉంటుందని రోడ్డు మీద తోపుడు బండ్లు పెట్టుకోవడంతో ఇంకా రద్దీ ఎక్కువ అవుతుందని పామిడి పట్టణ నాయకులు పామిడి ఇంచార్జ్,యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ద్రుష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్ పక్కన స్థలం నిరూపయోగంగా ఉ ండడంతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తోపుడు బండ్లు అన్ని ఒక చోట పెట్టి పట్టణం లో ట్రాఫిక్ సమస్య తగ్గించాలనే ఉద్దేశం తో ఈ కూరగాయల మార్కెట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఇప్పటి నుండి అసలు అభివృద్ధి మొదలు పెట్టామని నా తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఇచ్చిన మాట ప్రకారం పామిడి పట్టణాన్ని కచ్చితంగా అభివృద్ధి చేసి తీరుతామని గుమ్మనూరు జయరాం




తెలిపారు. ఇక్కడ కూరగాయల మార్కెట్ పెట్టడం తమకు ఎంతో సంతోషం అని ఇంతకుముందు ఎంతోమంది నాయకులు వచ్చారు వెళ్లారు గాని ఈ విదంగా పామిడి ని అభివృద్ధి బాటలో నడుపుతున్న గుమ్మనూరు జయరాం చరిత్ర ఉన్నంతవరకు ఆయన పేరు చిర-స్థాయిగా నిలిచిపోతుందని స్టానిక మహిళలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు శా-సనసభ్యులు గుమ్మనూరు జయరాం, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జింకల రామకృష్ణ, ముసలి రెడ్డి, బొమ్మ మోహన్, పట్టణ కన్వీనర కరూర్ శివ మరియు పామిడి పట్టణ, మండల కూటమి నేతలు, కార్యకర్తలు, అధికార సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రతి ఎకరాకు సాగు త్రాగునీరు సాధనకై మహాసభ కరపత్రాలను విడుదల చేసిన ఎన్. రామకృష్ణ

ఆత్మకూరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందర సోమవారం రోజున ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సాగు తాగునీటి సాధనకై జరగబోవు మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో జరుగు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మ౦-హాసభ ను జయప్రదం చేరని ఆంద్రప్రదేశ్,కౌలు రైతు సంఘం అనంతపురము జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనప నీలపాల రామకృష్ణ మాట్లాడుతూ,కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వత విముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం ,నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా ,గాలేరు ,నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు. రాయలసీమలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు.

వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు నిలయమైన

అనంతపురం జిల్లాలో 3,45, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రా-జెక్టును నిర్వీర్యంచేసే ప్రయత్నం చేస్తున్నారని కాలువను 10వేల క్యూసెక్కులకు పెంచి



సాగు భూములకు నీరు ఇవ్వకుండా ఇప్పుడు 2వ దశ కాలువకు లైనింగ్ చేయడానికి పూనుకున్నారని కాలువకు లైనింగ్ చేస్తే జిల్లా రైతుల మెడకు ఉరితాడు బిగించినట్లు అవుతుందన్నారు.


హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఉద్యమించ డానికి అలాగే రాయలసీమ జిల్లాలో ఉన్న అన్ని సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించే వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలను నిర్వహించటానికి ఈ ప్రాజెక్టుల మహాసభ ను జయప్రదం చేయాలని ఈ మహాసభకు అధిక సంఖ్యలో రైతులు,రైతుకూలీలుకౌలురైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమములో

రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, లలితమ్మ, రైతులు గోపాల్ నాయక్, ఓబులేష్, కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం శివ, తదితరులు పాల్గొన్నారు,

# అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీకి మరో బిగ్ షాక్ కట్టుబడి బాబాజీ 500 మందితో టిడిపి లో చేరిక

అనంతపురం, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

నియోజకవర్గంలోకి వచ్చిన 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడించానని... అయినా మీ తీరులో మార్పు రాలేదంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్ ఇచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. 22వ డివిజన్ కు చెందిన మైనార్టీ నాయకుడు కట్టుబడి బాబాజీ 500 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కట్టుబడి బాబాజీ వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి తెలుగుదేశం పార్టీలోకి చాలామంది వస్తున్నారని అన్నారు. నగరంలో 120



మసీదులు ఉన్నాయని.. వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క మసీదు అభివృద్ధికి కూడా రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వచ్చే రంజాన్ మాసంలోపు మసీదులకు సున్నంతో పాటు ఇతర మరమ్మత్తులకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ హయాంలో ఏ ఒక్క మైనార్టీకి కూడా న్యాయం జరగలేదన్నారు. అనంతపురం నగర మేయర్ వసీం తన అంకుల్ మాటలు విని ఏది పడితే అది మాట్లాడుతున్నారని.. ఇది సరైన పద్ధతి కాదన్నారు

AP 4PG 18 02 2025 TUESDAY qxp_Layout 1 17-02-2025 09:39 PM Page 2



## శ్రీ భైరవలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండమీద వెలసిన శ్రీ భైరవలింగేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేకువ జామున నే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## నేడు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ మొదటి వార్షికోత్సవం



యాడికి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని సాయంత్రం అమ్మవారి ఆలయంలో సావ-ూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం మహిళల చేత నిర్వహిస్తున్నట్లు, కావున ఈ కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు

## ఈనెల 19న సబ్సిడీ రుణ దరఖాస్తుదారులు ఎంపీడీవో కార్యాలయం నందు హాజరుకండి



యాడికి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

2024 - 25 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన కోసం ఈనెల 19న యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తుదారులు హాజరుకావాలని ఎంపీడీవో వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. యాడికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు కూడా సంబంధిత గ్రామాల్లో సబ్సిడీ రుణాలకు సంబంధించి ఎవరైతే లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారో వారిని ఈనెల 19న ఉదయం పది గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయం నందు హాజరు అయ్యేవిధంగా చూడాలన్నారు. దరఖాస్తుదారులు ఎంపీడీవో కార్యాలయానికి హాజరయ్యేటప్పుడు సబ్సిడీ రుణానికి అప్లై చేసిన దరఖాస్తు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర పత్రాలను తీసుకురావాలని, లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలనకు సంబంధిత బ్యాంకు అధికారులు కూడా హాజరవుతారని ఎంపీడీవో వీర్రాజు తెలిపారు

## పెన్నోబిలంలో ద్విచక్ర వాహనం చోరీ



ఉరవకొండ, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

మండల పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం వంతెన సమీపంలో ఓ రైతు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లినట్లు బాధిత వర్గాల సమాచారం. కొన్ని నెలల క్రితం దేవస్థానం దిగువన ఉన్న ఓ దుకాణంలో నగదు బంగారం అపహరించుకొలిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే దేవస్థానానికి వచ్చిన ఓ భక్తురాలి మెడలోని బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లారు. దేవస్థాన ఆవరణంలో దొంగతనాలు నిత్య కృత్యాలుగా మారాయనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన దర్జీ శ్రీనివాస్ రావు ఇంట్లో 25 తులాల బంగారం, 1,60,000 నగదు అపహరణకు గురైంది.

దొంగలు దొంగతనాలు నానాటికి పెరుగుతున్నప్పటికీ రికవరీలపై పోలీసులు దృష్టి పెట్టడం లేదు. పోలీసు నికా వైఫల్యమే ఎందుకు కారణమని బాధితులు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆంటీ తెఫ్ట స్క్వాడ్ నియమించి దొంగతనాల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

## అయ్యప్ప స్వామి దేవస్థానం కోసం మాజీ సర్పంచ్ స్థలం కేటాయింపు



ఉరవకొండ, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నెట్టెం నారాయణప్ప దంపతులు గ్రామ శివార్లలో ఉన్న తన సొంత స్థలాన్ని కేటాయించారు. భక్తులతో కలిసి ఆయన గుడి నిర్మాణ ఆవశ్యతకు కావలసిన స్థలాన్ని కొలతలు వేయించారు. తన అభిష్టాలు అయ్యప్ప స్వామి నెరవేర్చాడని ఆపదలో ఉన్నప్పుడు ఆయన దారి చూపించాడని అందుకే గ్రామంలో గుడి నిర్మాణానికి తన సొంత స్థలాన్ని ఉచితంగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

గుడి నిర్మాణానికి తాను తమ కుటుంబ సభ్యులు వంతు సహాయ సహకారాలు అందజేస్తామని మాజీ సర్పంచ్ నిత్యం నారాయణప్ప దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, టిడిపి మండల నాయకుడు జంగిడి గోవిందు పాల్గొన్నారు

## సర్వసభ్య సమావేశానికి హాజరైన అనర్హులపై చర్యలు తీసుకోండి,జయ ప్రకాష్ గౌడ్



కూడేరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం నందు సోమవారం రోజున జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మండల తెదేపా నాయకులు అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్న కి సర్వసభ్య సమావేశంలో జరిగిన సమస్యను అర్జీ రూపంలో విన్నవించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు 8 వ తేదీన జరిగినటువంటి సర్వసభ్య సమావేశానికి మరుట్ల-2 సర్పంచ్ లావణ్య తో పాటు ఆమె మామ నాగరాజు అనర్హుడై ఉండి కూడా సర్వసభ్య సమావేశంలో పాల్గొని కుర్చీలో దర్జాగా కూర్చోవడం సమసాత్మకంగా మారింది. దాంతో సమావేశపు అధ్యక్షులు అయి ఉండి కూడా నాగరాజును మందలించకపోవడం చర్చనీయాంసానికి దారితీసింది. సభకు అధ్యక్షత వహించాల్సిన ఎంపీడీవో, మరియు ఎంపీపీ ఆయనపై దాదాపు వారం రోజులు దాటుతున్న నాగరాజు పై చర్యలకు ఉపక్రమించకపోవడంపై మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన సర్వసభ సమావేశానికి మండల క్యాడర్ కలిగిన వ్యక్తి హాజరైన వెంటనే సర్వసభ్య సమావేశనికి వస్తే....ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలి. ఇతరులు ఎవరు సమావేశానికి హాజరు కాకూడదని ఎంపీడీవో ఎంపీపీ ఆంక్షలు విధించడంతో ఒక మండల కేడర్ కలిగిన వ్యక్తి సమావేశం నుండి వెనుతిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చింది. అలాంటిది మరి సర్పంచ్ లావణ్య మామ నాగరాజు సర్వసభ్య సమావేశానికి ఎలా వస్తాడంటూ, ఆయన సమావేశంలో కుర్చీలో ఆయన ఎలా దర్జాగా కూర్చుంటాడంటూ వారు ప్రశ్నించారు. దాంతో సర్వసభ సమావేశానికి అధ్యక్షత వహించిన అధికారులు కానీ ఎంపీపీ కానీ అనర్హుడైన నాగరాజును సర్వసభ్య సమావేశానికి ఎలా అనుమతించారంటూ జయ ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ విష-యమై అనర్హులను సర్వసభ సమావేశానికి అనుమతించిన ఎంపీడీవో ఎంపీపీ ల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సోమవారం రోజున అసిస్టెంట్ కలెక్టర్ బి. వినూత్నా కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్ బాట వెంకటేశులు, బొమ్మయ్య, సన్నీరప్ప గారి నారాయణస్వామి, గొల్ల వెంకటేశులు తదితర తెదేపా నాయకులు అర్జీని అసిస్టెంట్ కలెక్టర్ కు అందజేశారు

## డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయండి





యాడికి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయించాలని యాడికి మండల కేంద్రంలోని నాగుల కట్ట వీధి శివాలయం దగ్గర ఉన్న కాలనీవాసులు సోమవారం యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డికి, ఎంపీడీవో వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ మా కాలనీ యందు శివాలయం దగ్గర డ్రైనేజీ కాలువలు కోసము గతంలో గుంతలు తీసినారు కానీ వాటి పనులు నిలిచిపోగా వాటియందు మురుగు నీరు అంతా నిలువ అవుతూ దుర్వాసన ఎక్కువ అవుతున్నది, వాటి వలన శివాలయమునకు వచ్చు భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కావున డ్రైనేజీ కాలువ పనులు పూర్తి చేసి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా సెక్రటరీ గుండా నారాయణ స్వామి, చంద్రమౌళి, నాగరాజు, రామాంజనేయులు, నాగేష్ దేవేంద్ర, వెంకటరాముడు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు


## సేవా ఘడ్ కృషికి కూటమి ప్రభుత్వ చేయూత అభినందనీయం



ఉరవకొండ, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

15 కోట్ల భారత బంజారా ల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జన్మస్థలమైన సేవా గడ్ అభివృద్ధికి ప్రస్తుత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కృషి అభినందనీయమని సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎస్ కె కేశవ నాయక్ ప్రతినిధులు మహేష్ బంజారా కల్చర్ ఆర్గనైజర్ రామచంద్రనాయక్ ఉత్సవ ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ అభినందనలు తెలిపారు సోమవారం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తన ఐదేండ్ల పదవీకాలంలో సేవాగడ్ అభివృద్ధికి ఒక రూపాయి కూడా సహాయం చేయలేదని ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బంజారాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సేవా గార్డ్ నందు చేపట్టే అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు ఆర్థిక శాఖ మంత్రి చొరవతో 50 లక్షలు మంజూరు చేయించారు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సేవాగడ్ అభివృద్ధికి విశేషంగా కృషి సలుపుతానని హామీ ఇవ్వడం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ భోజనశాల నిర్మాణానికి 10 లక్షలు కేటాయించడం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కూడా సేవాగడ అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు వైయస్సార్ ప్రభుత్వంలో అనంతపురం జిల్లా వాసులు ఇద్దరికీ కీలకమైన నామినేటెడ్ పదవులు కేటాయించినప్పటికీ నిష్ప్రయోజనమే జరిగిందే తప్ప ప్రయోజనం మాత్రం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బంజారాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి సల్పుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు సేవా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రతినిధులకు బంజారా సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యార్థిని చావబాదిన శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ ను సీజ్ చేయాలి టీచర్ పవిత్ర పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి



ఉరవకొండ, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

విద్యార్థుల అభీష్టంగా విద్యను బోధించాలి అంతేతప్ప బెత్తంతో బోధించకూడదనే నియమాన్ని పూర్తిగా ఉల్లంఘించి విద్యార్థిని చావు వదిన ఉపాధ్యాయురాలిపై క్రిమినల్ కేసు నమోదు చేసుకొని, పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

అనంతపురం నగరంలో కురుగుంట దగ్గర ఉన్న శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి జయసూర్య ను హెూంవర్క్ రాయలేదని కారణంతో బాడీ మొత్తం కట్టితో వాతలు పడే విధంగా కొట్టడం జరిగిందన్నారు. వారి తండ్రి నిన్నటి రోజున స్కూల్ దగ్గరికి వెళ్లి ఎందుకు కొట్టారని అడుగుతున్నప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు నిర్లక్ష్యంగా సమాధానం తెలపడం జరిగింది. ఈరోజు విద్యార్థి సంఘాలుగా తల్లిదండ్రులతో కలిసి శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ దగ్గరికి వెళ్లి మాట్లాడగా విద్యార్థిని చావబాడమే కాకుండా తల్లిదండ్రులకు సరైన సమాధానం తెలుపకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.. విద్యార్థిని కొట్టిన టీచర్ కనీసం కనికరం లేకుండా తల్లితండ్రుల పైకు గట్టిగ అరుస్తూ వెళ్లడం జరిగిందన్నారు.. డీఈఓ కార్యాలయానికి వెళ్ళి వినతి పత్రం అందజేశారు విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నాయకులు వెళ్లి జరిగిన సంఘటనను డీఈఓ గారి దృష్టికి డిప్యూటీ డి వో గారి దృష్టికి తెలపడం జరిగింది.. తక్షణమే శ్రీ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఇప్పటికే జిల్లాలో విద్యాసంస్థలలో విద్యార్థులు చాలామంది కొట్టడం తిట్టడం వలన ఆత్మహత్యలు మరియు సూసైడ్ అటెంప్ట్ లో చేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నప్పటికీ కానీ జిల్లాలో విద్యాసంస్థల యాజమాన్యాలపై తీరు మారలేదు. మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని పైన అంతగా కొట్టాల్సిన పని ఏముందని ప్రశ్నించారు. అదేవిధంగా శ్రీ భారతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలను కళ్యాణ్ దుర్గం రోడ్డులో డీఈఓ కార్యాలయంలో ప్రవేశం తీసుకుని ఇప్పుడు షిఫ్టింగ్ కురుగుంట దగ్గర నడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఒక ప్రైవేట్ విద్యాసంస్థలు నడపడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు దీనిపైన జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించి తక్షణమే శ్రీ భారతీ ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు

## రుద్రాక్ష మాలలతో భోగేశ్వర స్వామి అలంకరణ..



పామిడి, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం మూడవ సోమవారం సందర్భంగా రుద్రాక్ష మాలల తో భోగేశ్వర స్వామి వారిని వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. అనంతరం సర్వభిషేకం, అర్చన, నివేదన, నవ విధ హారతులు గవించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య పరిష్కార వేదిక నిర్వహించిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



కూడేరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

కూడేరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న సోమవారం తహశీల్దారు గా బాధ్యతలు స్వీకరించారు, ప్రజా సమస్య పరిష్కార వేదికలో ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు, వచ్చిన 11 అర్జీలు ను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల మేరకు సమస్యలను పూర్తిగా పరిశీలించి అర్హత మేరకు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంబంధించిన భూ సమస్యలను, వెబ్ ల్యాండ్ కరెక్షన్, మ్యూ టిషన్, కొత్త పట్ట దారు పాస్ బుక్కులు, భూములు రీ సర్వే, చుక్కల భూములు, అన్ని సమస్యలను పూర్తిగా పరిశీలించి అర్హత ఉన్న మేరకు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మా స్థలం... మాకు ఇప్పించండి..! జిల్లా ఎస్పీ కు మొరపెట్టుకున్న బాధితుడు



అనంతపురం, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం ఉండబండ గ్రామానికి చెందిన అంగాప్ప తమ ముత్తాతల కాలం నాటి ఆస్తి స్థలాన్ని ఇప్పించాలంటూ అనంతపురం జిల్లా ఎస్పీని సోమవారం నాడు కలిసి వినతిపత్రం అందజేశారు....అసలు వివరాల్లోకి వెళితే.... విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో తమ ముత్తాతల కాలం నాటి చెందిన స్థలం ఎక్కడుందో తెలుసుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని ... ప్రస-్తుతం ఆ స్థలం ఎక్కడుందో తెలిసిందని (సర్వే నంబర్ 886/1954 ) అయితే ఆ స్థలంలో అప్పట్లో ఎం.పీ.పీ స్కూల్ నిర్మించారని ఇప్పుడు ఆ స్కూల్ శిథిలమైందని .... ఇప్పుడు మా గ్రామంలో కొత్తగా మరోచోట స్కూలు నీ నిర్మించారని ....కావున మా స్థలం మాకు ఇప్పించాలని మా స్థలానికి సంబంధించి విక్రయ పత్రాలు, దస్తావేజులు అన్ని ఉన్నాయని అంగప్ప ఎస్పీకి వేడుకున్నారు...

## మహిళల ఫిర్యాదులను ప్రాధాన్యతగా సకాలంలో పరిష్కారం చూపండి



అనంతపురం, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

మహిళల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ గారు 80 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.

## "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 75 పిటీషన్లు...



శ్రీ సత్య సాయి జిల్లా, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)
ఉరవకొండ, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లతో మర్యాదగా వ్యవహరించి చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న ఐపీఎస్ గారు ఆదేశించారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు మహిళా డిఎస్పి ఆదినారాయణ , ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి , ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు లో "స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలను పరివేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి

ఆత్మకూరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం మండల కేంద్రంలోని సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఈఓఆర్డి , స్థానిక పంచాయతీ సెక్రెటరీ పారిశుద్ధ కార్మికులుతో కలిసి అందరూ స్వచ్ఛందంగా ,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొని మండల కేంద్రంలోని ర్యాలీని నిర్వహించి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ

మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇందులో మహిళల భాగస్వామ్యం, ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమైనదని ఆయన అన్నారు. అలాగే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరు బయట చెత్త వేయరాదని వ్యర్థ పదార్థాలను తడి, పొడి చెత్త వేరుచేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రత అనేది చాలా ముఖ్యమని, దేవాలయాలలో, చర్చి, మసీదులలో చెత్త ఉండదని, అది పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని చోట్ల పరిశుభ్రత చర్యలు చేపట్టి శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ఆరోగ్యంపరంగా మనమంతా



పరిశుభ్రంగా ఉండడం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఆరుబయట ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని పడవే-యకుండా పారిశుద్ధ కార్మికుల బండ్ల ద్వారా చెత్తను సంపద కేంద్రానికి తరలించి చెత్తను సంపదగా మార్చేందుకు ప్రభుత్వం క్లాత్ మిత్రులను ఏర్పాటు చేసిందని, అక్కడ ఎరువులను తయారు చేసి పొలాల్లో వేసుకోవచ్చున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడుగుంత, సామూహిక ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త వృధా కాకుండా సంపద తయారు చేసేలా చూడాలని ఆయన అన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహా, ఈ ఓ ఆర్ డి, పంచాయతీ సెక్రటరీ, ఏపీవో, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలపై నిర్లక్ష్యం వద్దు...



పుట్టపర్తి , ఫిబ్రవరి 17 (అనంత ప్రభ)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీల పై నిర్లక్ష్యం వీడాలని డిఆర్ఓ విజయసారథి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ద్వారా ప్రజల నుండి వినతులను డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల కు సంబంధించి వచ్చిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని తెలిపారు. మండల స్థాయిలో కూడా వచ్చిన ఫిర్యాదుల ను క్షేత్రస్థాయిలో స్వ-యంగా వెళ్లి సంబంధిత శాఖ అధికారులు సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారునికి సంతృప్తి చెందేలాగా గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. మొత్తం 123 అర్జీలు వచ్చాయి. అలాగే పుట్టపర్తి డివిజన్ కు సంబంధించి 52, పెనుగొండ 47, కదిరి 8, ధర్మవరం 25 దాకా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల ద్వారా అర్జీలు వచ్చాయి.







## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే



రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

# 'స్టార్ హీరోకు మనవరాలిగా చేశా.. ఇప్పుడు హీరోయిన్‌గానా?' స్టార్ బ్యూటీకి



వెండితెర మీద రారాణిగా వెలిగిపోయిన హీరోయిన్లలో శ్రీదేవీ ఒకరు. అందం, అభినయంతో ఆమె ఎంతో మందిని అభిమానులుగా మార్చేసుకొన్నారు. తెలుగు మాత్రమే కాకుండా దక్షిణాదితోపాటు ఉత్తరాదిలో కూడా స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. హిందీ, తమిళం, తెలుగులో ఆమె నటించిన సినిమాలు సంచలన విజయాలు సాధించాయి. అయితే గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీదేవీ మాట్లాడుతూ.. రాఘవేంద్రరావుతో ఉన్న అనుబంధాన్ని చెప్పుకొన్నారు. ఆమె చెప్పిన మాటలు మీరే చూడండి..

దర్శకుడు రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. ఆయన సినిమాలో పనిచేసిన ప్రతీ హీరోయిన్ ఒక డ్రీమ్ గర్ల్ అవుతుంది. మేము చేసిన ప్రతీ సినిమా హిట్.. ప్రతీ పాట హిట్. నేను రాఘవేంద్రరావు కలిసి పనిచేసిన మొదటి సినిమా పదహారేళ్ల వయసు అని తన గత అనుభవాలను శ్రీదేవీ గుర్తు చేసుకొన్నారు.

ఒక రోజు రాఘవేంద్రరావు నా వద్దకు వచ్చారు. ఆయనతో మాట్లాడుతూ.. మీకు ఓ షాకింగ్ న్యూస్ ఇవ్వబోతున్నానని చెప్పాడు. నువ్వు నేను కలిసి మళ్లీ వర్క్ చేయబోతున్నాం అని చెప్పారు. దాంతో అది షాకింగ్ న్యూస్ ఎలా అవుతుంది? మంచి న్యూస్ కదా అని ఆయనను ప్రశ్నించాను. దాంతో లేదు లేదు నువ్వ ఓ పెద్ద హీరోతో కలిసి నటిస్తున్నావు అని చెప్పారు.

అయితే రాఘవేంద్రరావు పెద్ద హీరో అని చెప్పగానే.. నాలో ఆసక్తి పెరిగింది. వెంటనే ఆ పెద్ద హీరో ఎవరో చెప్పండి అని అన్నాను. అయితే కాసేపటికి ఆయన ఎవరో కాదు.. ఎన్టీ రామారావు గారు. ఆయనతో నీవు నటించబోతున్నావని చెప్పారు. దాంతో నేను నిజంగానే షాక్ గురయ్యాను అని శ్రీదేవి చెప్పారు.

అయితే ఎన్టీ రామారావు పక్కన హీరోయిన్‌గా అని చెప్పగానే.. సార్ నేను.. ఇంతకు ముందు నేను ఆయన పక్కన నేను మనవరాలిగా నటించాను. నేను ఎలా హీరోయిన్‌గా చేయగలగుతాను అని అడిగాను. దాంతో మీరు భయపడొద్దు.. నేను ఉన్నాను కదా.. ఎన్టీఆర్‌తో కూడా చెప్పాను. ఆయన కూడా ఒప్పుకొన్నారు. నేను చాలా సంతోషంలో మునిగిపోయాను అని శ్రీదేవీ చెప్పారు. గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో వైరల్ అవుతున్నది.

గతంలో శ్రీదేవీ, ఎన్టీఆర్ కలిసి నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. ఈ సినిమాలు భారీ కలెక్షన్లు వసూలు చేయడంతో సూపర్ హిట్ అందుకొన్నాయి. వారిద్దరి జోడి క్రేజీగా మారింది. వారు నటించిన సినిమాల్లో వారి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ అభిమానులను ఆలరించింది. వారిద్దరి కలిసి నటించిన సినిమాల్లోని పాటలు అన్ని వర్గాలను ఆకట్టుకొన్నాయి.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా



దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆపరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com